## మైనార్టీలకు రంజాన్ తోఫాల పంపిణీ



రుద్రూర్ బతుకమ్మ : రంజాన్ పండుగను పురస్కరించుకుని రుద్రూర్ మండల కేంద్రంలోని మైనార్టీ కుటుంబాలకు గురువారం ఉప సర్పంచ్ నిస్సార్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో రంజాన్ మాసాన్ని ఆచరిస్తారని తెలిపారు. కఠోర ఉపవాస దీక్షలతో అల్లాహ్ ని ప్రార్థిస్తూ దేశం, రాష్ట్రం, ప్రపంచం సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటారని తెలిపారు. ఇంతటి పవిత్రత కలిగిన పండగను నిరుపేదలు సైతం ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలనే సంకల్పంతో నిరుపేద కుటుంబాలకు రంజాన్ తోఫాలు పంపిణీ చేసినట్టు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ సుభాని, మైనార్టీ నాయకులు, మైనారిటీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి లారీ బోల్తా..





భిక్కనూరు, బతుకమ్మ : భిక్కనూర్ మండలం సిద్ధ రామేశ్వర నగర్ గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు అది తప్పి లారీ బోల్తా పడింది. వివరాల్లోకి వెళితే మేడ్చల్ నుండి హర్యాన వైపు వెళ్తున్న లారీ టీజీ 07 టీ 7834 ఎన్ హెచ్ 44 జాతీయ రహదారిపై బోల్తా పడింది. ఈ విషయం తెలుసుకున్న భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు సంఘటన స్థలానికి చేరుకొని లారీలోని డ్రైవర్ క్లీనర్ను బయటకు తీశారు. కాగా లారీ డ్రైవర్ మద్యం సేవించి ఉండడంతోనే లారీ బోల్తా పడినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.



## కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా సర్దార్ సింగ్



ఎల్లారెడ్డి (గాంధారి), బతుకమ్మ : కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా గాంధారి మండలం గండివేట్ తండాకు చెందిన సర్దార్ సింగ్ నియామకం అయ్యారు. నూతనంగా నియామకమైన సర్దార్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఉద్యమకారునిగా గుర్తించడంతో పాటు, కాంగ్రెస్ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో తనకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం చాలా సంతోష కరమన్నారు. మదన్మోహన్రావు ముఖ్య అనిచరుడైన తనకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావులకు తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన సర్దార్ సింగ్ పేర్కొన్నారు.

## డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీగా కర్క అశోక్ నియామకం




రుద్రూర్, బతుకమ్మ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల్లో భాగంగా రుద్రూర్ గ్రామానికి చెందిన కర్క అశోక్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీగా నియామకమాయ్యారు. ఎన్నో ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన కర్క అశోక్ కు డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీగా పదవి దక్కడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీగా పదవి ఇచ్చినందుకు ఆయన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బోధన్‌లో ప్రశ్నాపత్రం లీక్ కాలేదు

### . . . సోషల్ మీడియాలో వైరల్ అంతా ఉత్తిదే . . . 24 గంటల్లోనే ఇద్దరి పై సస్పెన్షన్ ఎత్తివేత

### . . . విద్యాశాఖ అధికారుల విచారణపై విమర్శల వెల్లువ

నిజామాబాద్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలో పదవ తరగతి హింది ప్రశ్న పత్రం లీక్ వ్యవహారం విచారణ పై పలు విమర్శలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈనెల 18న జిల్లాలోని మూడు పరీక్ష కేంద్రాల నుంచి హిందీ ప్రశ్నాపత్రం లీక్ అయిందని 9 మంది చీఫ్ సూపరింటెండ్ లతోపాటు డిపార్టెంటల్ ఆఫీసర్లను సస్పెన్షన్ చేసిన విషయం తెలిసింది. ఈ విచారణలో హడావిడి నిర్ణయం తీసుకున్నారో లేక ఒత్తిళ్లకు తలోగ్గరో తెలియదు కానీ ఇద్దరు అధికారులపై సస్పెన్సన్ ఎత్తివేస్తూ డీ ఈ ఓ ఉత్తర్వులు ఇచ్చారు. ఉగాది పండగ నాడు బోధన్ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ గా విధులు నిర్వహించిన పెంటాకలన్



పత్రికా ప్రకటన


తేదీ 18.03.2026 రోజున SSC పబ్లిక్ పరీక్షలు మార్చి 2026 కు సంబంధించి రెండవ పరీక్ష అనగా 9 H (హిందీ) మరియు 9 T (తెలుగు) కి సంబంధించిన ప్రశ్న పత్రాలు జడ్.పి.హెచ్.ఎస్. ఆలూరు, జడ్.పి.హెచ్.ఎస్. మెండోరా మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ బోధన్ ల నుండి సోషల్ మీడియాలో వైరల్ అవ్వడానికి కారణమైన (09) మంది క్రింది సిబ్బందిని గౌరవ కలెక్టర్ గారి ఆదేశాల మేరకు విధుల నుండి తొలగించి సస్పెండ్ చేయడం జరిగింది.

1. Sri B Rajendhar, GHM, ZPHS Degaon, Aloor (M).
2. Sri T Vijay Kumar, SA, ZPHS Macherla, Aloor (M).
3. Sri P Umender, SGT, ZPHS Merdhapally, Aloor (M).
4. Sri N.Sagar, SGT, MPUPS Deekampally, Aloor (M).
5. Smt P.Mamatha, GHM, ZPHS SRSP, Mendora (M).
6. Sri G.Ravinder, SA, ZPHS Velgatoor, Mendora (M).
7. Sri Ch.Bupathi, SA, ZPHS SRSP, Mendora (M).
8. Sri K.Venu, SA, ZPHS Pentakalan, Bodhan (M).
9. Sri A.Shivananda Rao, SA, ZPHS Kaldurki, Bodhan (M).

తదుపరి పరీక్షలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు గుర్తించినచో కఠిన చర్యలు తప్పవని గౌరవ కలెక్టర్ తెలుపడం జరిగింది

జిల్లా విద్యాశాఖ అధికారి
నిజామాబాద్.

జెడ్పిహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ కే. వేణు, డిపార్టెంటల్ ఆఫీసర్గా వ్యవహరిం చిన కల్దుర్కి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ అసిస్టెంట్ శివానంద రావులపై గురువారం వెలువరి ంచిన సస్పెన్షన్ శుక్రవారం ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నారు. ఈ వ్యవహారం ఇప్పుడు జిల్లా విద్యాశాఖ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు జరిపిన విచారణ అంతా ఉత్తిదేనా అని విమర్శలు వస్తున్నాయి. 24 గంటలు గడవక ముందే ఇద్దరికీ క్లీన్ చీట్ ఇచ్చి సస్పెన్షన్ ఎత్తివేయడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని వాదనలు వినిపిస్తున్నాయి. పదో తరగతి ప్రశ్నాపత్రం లీక్ తో జిల్లా పరువు గంగలో కలిసింది. అలాంటి తప్పిదాలు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం 24 గంటల్లోనే ఎలా క్లీన్ చీట్ ఇచ్చారని చర్చ మొదలైంది..



తేది 19.03.2026.

పత్రికా ప్రకటన

పదవ తరగతి పరీక్షల కేంద్రం అయినా ప్రభుత్వ జూనియర్ కళాశాల, బోధన్ లో ప్రశ్నపత్రం వైరల్ అయిన ఘటనకు సంబంధించి ఈరోజు అధికారుల విచారణలో అవాస్తవమని తేలింది. గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్ అయిన K.Venu, S.A ZPHS Pentakalan, Bodhan మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ అయిన A.Shivanand Rao, SA, ZPHS Kaldurki, Bodhan ల యొక్క సస్పెన్షన్ను ఎత్తివేయడం జరిగిందని తెలియజేస్తున్నాము.

జిల్లా విద్యాశాఖ అధికారి
నిజామాబాద్

## లక్ష్మీ గోదా సమేత వేంకటేశ్వర స్వామిని వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పోచారం



బాన్సువాడ, బతుకమ్మ : తెలుగు నూతన సంవత్సరాది "పరాభవ" నామ ఉగాది పండుగ సందర్భంగా బీర్కూర్ మండలం తిమ్మాపూర్, బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట్ గ్రామాల్లో గల లక్ష్మీ గోదా సమేత వేంకటేశ్వర స్వామిని వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిమ్మాపూర్ ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ఉగాది పండుగ వేడుక, పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలో కొన్ని దశాబ్దాల తర్వాత లక్ష్మీ గోదా సమేత వేంకటేశ్వర స్వామి కొండ చుట్టూ ఉగాది పండుగ సందర్భంగా జరిగే గిరి ప్రదక్షణ పునః ప్రారంభం చేశారు. గత కొన్ని దశాబ్దాల క్రితం వెంకటేశ్వర స్వామి కొండ చుట్టూ ఎడ్ల బండ్లతో గిరి ప్రదక్షణ సంబరంగా జరిగేది. చుట్టూ ప్రక్కన ఉన్న గ్రామాలనుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనేవారు. కాలక్రమేన మరుగున పడింది. తిరిగి గురువారం మాధవానంద స్వామి వారి సలహాలు, సూచనల మేరకు పోచారం ఆధ్వర్యంలో పునః ప్రారంభం గిరి ప్రదక్షణ చేశారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ ప్రజలందరూ ఆనందమయంగా ఉండాలని, అద్భుతమైన విజయాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ తెలుగు నూతన సంవత్సర "పరాభవ" నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం దంపతులు పుష్ప, పోచారం శంభురెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, బీర్కూర్, బాన్సువాడ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# ఆనాటి నా పల్లె కల ఎటువాయే..!

### . . . తరతరానికి మారుతున్న పాత పద్ధతులు



నాడు...

ఇందల్ వాయి, బతుకమ్మ :
ఉగాది పండగ అంటేనే సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం. దీనిని అత్యంత పర్వదినంగా, తెలుగు నూతన సంవత్సరంగా తెలుగు ప్రజలు జరుపుకుంటారు. ఉగాది పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని నాటి కాలంలో ఉగాది పండగ రోజు సాయంత్రమైందంటే ఎడ్లబండ్లతో గ్రామ గ్రామాలలో పండగ వాతావరణం తో కిటకిటలాడేవి. పండగ రోజున ఎడ్లకు రంగులు అద్ది, బండ్లను తాటి కొమ్మలతో అలంకరించి, ముస్తాబు చేసి గ్రామాలలో ఉన్న అమ్మవార్ల చుట్టూ ఎడ్ల బండ్లను తింపేవారు. కాలానికి అనుగుణంగా నేటి తరంలో ట్రాక్టర్ లనే ఎడ్ల బండ్లుగా గ్రామాలలో తింపడంతో గతంలో ఉన్న పండగ వాతావరణం అంతగా ప్రజలను ఆకర్షించలేకపోతున్నాయి. ఏది ఏమైనా పాతకాలం జ్ఞాపకాలే మధురం.



నేడు...